# బొన్సాయ్

అందమైన ప్రకృతిని ఆరాధించేవారికీ, ఆ ప్రకృతి లోతుపాతులు తెలుసుకోడానికి 'శస్త్ర చికిత్స' చేసి, పరిశోధించేవారికీ మధ్య ఆలోచనారీతుల్లో చాలా తేడా వుంటుంది. ఐతే, మనసులో మెదిలే ఈ రెండు రకాల భావాలమధ్య ఎక్కడో ఒకచోట సంయమనం అనేది వుండకుండా వుంటుందా? ఇది ఒక రకమైన 'విచికిత్స' అనే చెప్పాలి.



సుగంధి 'బొన్సాయ్' చెట్లని మొట్టమొదటిసారి 'ఫ్లవర్ షో'లో చూసింది. అప్పటికి సుగంధి పి.యు.సి చదువుతోంది. చిన్న చిన్న తొట్టెల్లో, బుల్లి బుల్లి చెట్లు వాటికి గోలికాయలంత కాయలు. చిటికెన వేళ్ళలాగా వూడలుదిగుతూన్న మర్రిచెట్లు. ప్రత్యేకమైన యీ బొన్సాయ్ సెక్షన్ నుంచి కదలలేకపోయింది సుగంధి. రెప్పలార్పకుండా ఎగ్జిబిషన్‌లోని బొన్సాయ్ చెట్లనే చూస్తున్న సుగంధిని చూసి "మేడమ్—మీకు కూడా యిలా పెంచాలని వుందా?" అని అడిగాడు సూటేసుకు నిల్చున్న యువకుడు.

సుగంధి ఆ యువకుణ్ణి చూసీ చూడగానే ప్రేమలో పడిందని అనుకుంటే పాఠకులు పప్పులో కాలేశారని అనుకోవాలి. సుగంధి ప్రేమలో పడింది నిజమే! అయితే 'రొమాన్స్' అన్నది యువకుని మీదకాక ఆ బొన్సాయ్ చెట్ల మీద కలిగింది. తనుకూడా ఫ్లవర్ షోలో పాల్గొని, ఎప్పటికైనా యీ యువకుని లాగా ఫస్ట్ ప్రయిజు పుచ్చుకోవాలని అక్కడికక్కడే నిశ్చయానికి వచ్చింది.

తల్లీ తండ్రీ ఫ్లవర్ షోలోని మిగతా సెక్షన్స్ అన్నీ తిరిగి వచ్చారు. కాని సుగంధి మటుకు బొన్సాయ్ సెక్షన్ నుంచి కదలలేదు. ఆ చెట్లు ఎలా పెంచుతారు? అసలు యీ చెట్లకి యీ పేరు ఎలా వచ్చింది? అంటూ ప్రశ్నలు మొదలు పెట్టింది.

సన్నగా, పచ్చని పసిమితో పదహారు పదిహేడేళ్ళ అమ్మాయి మంచి యింగ్లీషులో ప్రశ్నలు వేస్తుంటే ఆఖరికి ఋష్యశృంగుడు కూడా ఇంగ్లీషు నేర్చుకుంటాడు. అందమైన యీ అమ్మాయి, సెల్వార్ కమీజ్ వేసుకుని దుపట్టాగాలిలో అల్లల్లాడుతుంటే, సన్నని పేట్రా పరిమళంతో బొన్సాయ్ చెట్లగురించి వివరాలు అడుగుతున్నప్పుడు, ఆ యువకుని దృష్టి యీ బుల్లి చెట్ల మీదకంటే—ఆ అమ్మాయి లావణ్యం మీదనే నిలపటం మొదలు పెట్టింది.

"వీటిని జపాన్‌లో ఎక్కువ పెంచుతూంటారు. అసలు యీ బొన్సాయ్ ఆర్ట్ అక్కడి నుంచే వచ్చింది. బొన్సాయ్ అంటే మరుగుజ్జు అని అర్థం. పెద్ద పెద్ద చెట్లని చిన్నప్పటినుంచే జాగ్రత్తగా కత్తిరించి మరుగుజ్జుల్లాగా బుల్లివిగా వుండేట్లు చూడాలి..." అన్నాడు ఆ యువకుడు.

"వీటిని గురించి లిటరేచర్ వుందా?" అడిగింది.

"కావలసినన్ని పుస్తకాలున్నాయి. కలర్ పిక్చర్సుతో సహా—హిగిన్ బాదమ్స్‌లో దొరుకుతాయి. నూట ఎనభై రూపాయలు—నేను కొన్నాను. కావలిస్తే 'లెండ్' చేస్తాను. మీ ఎడ్రస్ యిస్తే—నేనే తీసుకొచ్చి యిస్తాను..." అన్నాడు ఆ యువకుడు ఆశగా సుగంధి కళ్ళలోకి చూస్తూ.

ఆ అబ్బాయి విసిరిన సజెషన్ సుగంధి చెవులోకి వెళ్ళలేదు.

ఇంతలోకే వాళ్ళమ్మ—"ఏమే సుగంధీ... యింకా నీ మాటలు అవలేదా? షో అంతా చూడటం అయిపోయింది." అంటూ వచ్చింది. వెనకాలే టీ షర్ట్‌లో ఆమె తండ్రి కూడా వున్నాడు.

"బ్యూటిఫుల్ నేమ్" అన్నాడు ఆ యువకుడు—మృదువుగా సుగంధికే వినిపించేటట్లు.

అయితే సుగంధికి అతని-కంఠంగాని, అందులోని మార్దవంగాని వినిపించలేదు. "హిగిన్ బాదమ్స్‌లో అడిగితే దొరుకుతాయా?" అని మళ్ళీ అడిగింది.

"ఏ పుస్తకాల షాపులోనైనా దొరుకుతాయి. యీ మధ్య వీటి డిమాండ్ చాలా పెరిగింది. దొరక్కపోతే చెప్పండి. ఇదీ నా నెంబర్... ఫోన్ చేస్తే నేను తెచ్చిస్తాను" అన్నాడు. అమ్మాయిని మళ్ళీ కలుసుకునే అవకాశం దొరుకుతుందేమోనని.

విరగబూసిన బోగెన్విల్లాలు, సూర్యుని వైపు మొఖం తిప్పుకున్న పెద్ద పెద్ద సూర్య కాంతపువ్వులు, రంగు రంగుల క్రోటన్స్‌లు, రంగుల మయంగా వున్న మెట్ట తామరలు, గర్వంగా తలలాడిస్తున్న రోజా పువ్వులు వేటినీ సుగంధి గమనించలేదు. ఎక్కడయితే బొన్సాయ్ తొట్టెలు పెట్టారో వాటి ముందు మటుకు నిలబడిపోతూ, షో చూసి యింటికి తిరిగి వచ్చేసింది.

'సుగంధి... ఎ బ్యూటీఫుల్‌నేమ్' అని ఆ అపరిచిత యువకుడు అన్నట్లు—ఆమె పేరు అందంగానే గాక, ప్రత్యేకంగా వుందని చాలా మంది ఫ్రెండ్స్ అంటూంటారు. అసలు సుగంధి అని పేరు పెట్టటానికి కారణం, సుగంధి తల్లి లేడి వెల్లింగ్టన్‌లో నెప్పులు పడుతున్నప్పుడు సుగంధి తాతగారు కోడలిని చూడటానికి వచ్చారుట. ఆయన కారు దిగి లోపలికి రాబోతుంటే, గేటు ముందు ఓ చిన్న పిల్ల 'సింహాచలం సంపంగి పూలని రూపాయికి ఆరు' అంటూ కొనమని బతిమాలింది. ఆ పువ్వులు కొని జేబులో పెటుకు-మెట్లు ఎక్కుతుంటే 'ఆడపిల్లపుట్టింది' అంటూ కొడుకు శుభవార్త మోసుకొచ్చినపుడు—వెంటనే తన జేబులోని సౌగంధిక పుష్పాల పేరుని తన మనుమరాలికి పెట్టాలని అనుకున్నారు.

"మై సన్... నీకు సుగంధి పుట్టింది" అన్నాడు కొడుకుని కంగ్రాట్యులేట్ చేస్తూ.

భారత ప్రభుత్వం వారు నిర్దేశించినట్లు సంపన్నుల యింట పరిమిత సంతానంలో అబ్బాయి తరువాత కలిగిన అమ్మాయి అవటం చేత సుగంధికి, అడిగ్గింది....



— మాలతీ చందూర్

'లేదు' అనిపించుకోటం తెలీదు. స్టెల్లామేరిస్‌లో చదువుతున్న సుగంధి—ఫ్లవర్ షో అనంతరం బొన్సాయ్ మొక్కల ప్రేమలో పడింది.

నూటయాభై, నూరు చొప్పున ఆరు బొన్సాయ్ తొట్లెలు కొంది. ఏడాది, మూడేళ్ళు, అయిదేళ్ళు పదిహేనేళ్ళు... మొక్కల వయసుని బట్టి ఖరీదు పెరుగుతూ వుంటుంది. రావి చెట్టు, జామచెట్టు ఖరీదు ఎక్కువ. బేసిన్ ఆకారంలో చుట్టూ గుంపులుగా, పొట్టి, వేళ్ళు కనిపిస్తూ, పైకి ఆకులు చిన్న చిన్నవిగా, మహా వృక్షమైన రావిచెట్టుకు—సూక్ష్మ ఆకారంలో వున్నాయి బొన్సాయ్ రావి మొక్క అంటే సుగంధికి ప్రాణం. కాలేజీ నుంచి వచ్చాక—ఒక్కొక్క చెట్టుకి ఎన్ని ఆకులున్నవీ, నిమ్మ చెట్టుపూలు అతిచిన్నగా, బుల్లిబుల్లిగా పూసి, అవి గోలికాయల్లాగా కొద్ది కొద్దిగా పెరుగుతుంటే సుగంధి హృదయం ఆనందంతో తుళ్ళిపడుతూండేది.

కాలేజీ చదువునుంచి, పోస్టు గ్రాడ్యుయేటు అయి, పెళ్ళి చేసుకునే వేళకి సుగంధి, ఆనాడు ఫ్లవర్ షోలో కన్న కలలు నిజం అయ్యాయి. సుగంధికి పెళ్ళయిన సంవత్సరంలోనే ఆ ఏటి ఫ్లవర్ షోలో బొన్సాయ్ సెక్షన్‌లో సెకండ్ ప్రయిజు వచ్చింది.

నిమ్మ, నారింజ, రావి, మర్రి, జామ, టేకు, చింత, తుమ్మ మన దేశంలో పెరిగే మహా వృక్షాలని అతి శ్రద్ధతో-మరుగుజ్జు చెట్లుగా పెంచి, వాటిని చిన్న చిన్న తొట్లలో అందంగా అలంకరించి, భోజనాల బల్లమీద డ్రాయింగ్ రూమ్‌లో వుంచటమేగాక ఇంటి ముందు వున్న మామిడి చెట్టు చుట్టూ సిమెంట్ చేయించి, ఆ చెట్టు మొదట్లో ఈ తొట్లెల్ని పెడుతూండేది. సుగంధీ నారాయణరావు బొన్సాయ్ ఆర్ట్‌లో ప్రముఖురాలయింది. ఎక్కడైనా ఫ్లవర్ షోవుంటే-సుగంధిని పాల్గొనమని, ఆమె పెంచుతున్న బొన్సాయ్ చెట్లని ప్రదర్శించమని అడుగుతుండేవారు.

పూలచెట్లు, పళ్లచెట్లు, తోటలూ పెంచే హార్టీకల్చరల్ సొసైటీలో చాలామందికి సుగంధి—బొన్సాయ్ సుగంధిగా తప్ప సుగంధీ నారాయణరావుగా తెలియదు. ఫ్లవర్ షోలో బొన్సాయ్ చెట్లని ప్రదర్శించినప్పుడు మటుకే సుగంధీ నారాయణరావు అని వుండేది.

సుగంధికి దేనికీ లోటులేదు. అందం వుంది, ఆరోగ్యం వుంది, లిటరేచర్ ఎం.ఎ.డిగ్రీ వుంది. కారు వుంది. సంపదవుంది. ప్రేమించే భర్తవున్నాడు. ఆమె మనసుకి నచ్చిన హాబీవుంది. ఆమె పెంచుతున్న బొన్సాయ్ మొక్కలకి ఏటేటా ఫ్లవర్ షోస్‌లో ప్రయిజులు వస్తున్నాయి. పరిపూర్ణంగా సాఫీగా వున్న ఈ జీవితంలో సుగంధికి—అప్పుడప్పుడు కొత్త అసంతృప్తిగా వుండేది. ఆ అసంతృప్తి ఒక్కోసారి ముల్లులా ఆమె హృదయాన్ని పొడుస్తూండేది

ఆధునిక దంపతులు—అన్ని విషయాలూ నిస్సంకోచంగా మాట్లాడుకునేవారు అవటం చేత సుగంధి భర్తతో అంది.

"మనం ఫామిలీ స్టార్ట్ చెయ్యాలి." అని!

నారాయణరావు పులిక్కిపడి—భార్య వంక ఖంగారుగా చూశాడు.

"ఎందుకంత ఖంగారుగా చూస్తున్నారు? మొదట్లో పిల్లలొద్దనుకున్నాం. నాకు అమ్మాయో, అబ్బాయో కావాలని వుంది" అంది బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటున్న భర్తతో.

నారాయణరావు ప్రశ్నార్థకంగా భార్యవంక చూశాడు.

"మనిద్దరం డాక్టరు దగ్గిరకెళ్లాలి." అంది సుగంధి.

ఆరు నెలల్లో సుగంధికి నెల తప్పింది. లేడీ డాక్టరే ప్రాగ్ టెస్ట్ చేసి సుగంధి కడుపుతో వున్నదని నిర్ధారించి చెప్పింది. సుగంధికి చాలా చాలా సంతోషంగా వుంది. నారాయణరావుకి కూడా మహా ఆనందంగా వుంది. ఇక యింట్లో పెద్దల సంగతి చెప్పనే అక్కర్లేదు. చాలా అపురూపంగా, కాలు కింద పెట్టనివ్వకుండా చూసుకుంటున్నారు అందరూ.

మనసుకి ఆహ్లాదం కలిగించే పుస్తకాలు, మంచి ఆలోచనలు వచ్చే బుక్స్ చదువుతే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా అందంగా వుంటారు. అలాంటివి చదువు" అని ఒక ఫ్రెండు సలహా యిచ్చింది.

సుగంధి క్రైమ్ బుక్స్, థ్రిల్లర్స్ చదవటం మానేసి రొమాంటిక్ నవలలూ, మహా పురుషుల జీవిత చరిత్రలూ, మహనీయుల ప్రవచనాలూ చదవటం మొదలు పెట్టింది. అట్లా చదువుతున్నప్పుడే సుగంధికి ఒక రకమైన భయం అనుమానం కొద్దిగా చోటు చేసుకోటం మొదలయింది.

ప్రకృతిలోని తులాత్మకమైన బాలన్స్ గురించి రాస్తూ "మనిషికి ప్రకృతిని మార్చే హక్కులేదు. అరణ్యాలని నరికి వన్యమృగాలని నాశనం చేసిన మనిషి, అక్కడితో వూరుకోక తన ఆనందం కోసం, తనలోని అహాన్ని ప్రదర్శించుకోటానికి జంతువుల చర్మాలని అలంకరణ వస్తువులుగా వాడుతున్నాడు. సహజంగా స్వేచ్ఛగా తిరిగే జంతువులని వేటాడి చంపి, వాటి తలకాయలని, చర్మాన్ని డ్రాయింగ్ రూమ్‌లో వుంచుకోవటమంత హేయమైన పనిమరొకటి లేదు. అంతేకాదు, ఈ మధ్య చెట్లని కూడా వాటి సహజమైన పరిమాణంలో ఎదగనివ్వటంలేదు. పట్టు పురుగులని సల సలకాగే నీళ్లల్లో వేసి వాటి గూళ్లతో అందమైన పట్టుచీరెలని తయారు చేస్తున్న మనిషి, తన ఆనందంకోసం చెట్లని కూడా సహజంగా ఎదగనివ్వటంలేదు. వాటి వేళ్లు కత్తిరించి, తీగెల్తో కట్టి, వాటి పెరుగుదలని అరికట్టి 'బొన్సాయ్' అన్న పేరుతో అసహజంగా చెట్లని పెంచటం అన్యాయం కదా! మనిషి ఎదగకుండా, అంగుష్ఠమాత్రుడిగా వుంచటానికి, నెత్తిమీద సుత్తి పెట్టి రోజూ కొడితే ఎలా వుంటుంది? మనిషి కాలివేళ్ళూ చేతి వేళ్లూ గోళ్లతోపాటు ఎదగకుండా కత్తిరిస్తే మనిషి ఆ బాధని భరిస్తాడా? చెట్లకి ప్రాణం వుంది అని ఒప్పుకున్న మనిషి, ఆ ప్రాణులని సహజంగా ఎందుకు ఎదగనివ్వటంలేదు. హాయిగా స్వేచ్ఛగా ఎదిగిన మహా వృక్షాలకున్న అందం ఠీవి, యీ మరుగుజ్జు చెట్లలో ఎక్కడుంది?..."

సుగంధి మరి చదవలేకపోయింది. చదువుతున్న పుస్తకాన్ని అలా పక్కన పెట్టేసింది. ఆమె మనసు

రకరకాల భావాలతో వుక్కిరి బిక్కిరవుతోంది. ఆ వ్యాసం రాసిన రచయిత మీద బ్రహ్మాండమైన కోపం వచ్చింది. అసలు కళ అంటే యితనికేం తెలుసు? ప్రకృతిని బంధించేస్తున్నారో అని ఏడ్చే యీ వ్యక్తి—ఆఖరికి కూరలనికూడా చెట్లనుంచి కొయ్యవద్దంటాడా! "పూల దారాలతో మా గొంతు బిగించి, గుండెలలో సూదులు గుచ్చి గుచ్చి..." ఘంటసాల పద్యం జ్ఞాపకం వచ్చింది.

నిజంగా హృదయం లేని వాళ్లా యీ ఆడవాళ్లు? ఛీ-ఛీ... యీ పిచ్చి ఆలోచనలు మనసులోకి రానివ్వకూడదు. ఎవరో చాదస్తుడు రాసిన వ్యాసం తనని యింత కలవరపెడ్తోందేమిటి? చెట్లని సహజంగా ఎదగనివ్వక మనిషి అతి తెలివిగా వాటి పెరుగుదలని అసహజంగా కంట్రోల్ చేస్తున్నాడు. ఇలాగే మనిషిని కూడా ఎదగనివ్వకుండా షోకేసులోని బొమ్మల్లాగా చిన్నసైజులో వుండేట్లుగా మందులు ఎవరైనా కనిపెడితే... అప్పుడు మనిషి ఏం చేస్తాడు? 'చెట్ల వట్ల చేసిన అపచారానికి—యిది పరిణామం అనుకుంటాడా?..." పదే పదే ఆ రచయిత మాటలు జ్ఞాపకం వస్తున్నాయి సుగంధికి.

చెట్లకి ప్రాణం వుందా? అవి నిజంగా బాధపడతాయా? వాటికి నెప్పి తెలుసా? సంగీతం వింటే చెట్లు గబగబ ఎదుగుతాయని, వాటిని ప్రేమతో పోషణ చేస్తే బాగా ఏపుగా ఎదుగుతాయని ఎక్కడో చదివింది. తను మటుకు బొన్సాయ్ మొక్కలని ప్రేమగా-శ్రద్ధగా పెంచలేదా? అయితే వాటిని తన ఆనందంకోసం, గొప్పకోసం పెంచానన్న నిజం మరవలేకపోయింది సుగంధి.

ఎంత మర్చిపోదామన్నా సుగంధి, ఆ వ్యాసాన్ని మర్చిపోలేకుండా వుంది. తను నిజంగా ఆ చెట్లని బాధించిందా? వాటి సహజ పెరుగుదలని బలవంతంగా ఆపేసిందా? బొన్సాయ్ చెట్ల కొమ్మలకి వైర్లు వేసి కట్టటం, కొమ్మల్ని కత్తిరించి వాటి వేళ్లు ఎదగకుండా కత్తెరతో కత్తిరించటం, మాటి మాటికి జ్ఞాపకం వస్తోంది సుగంధికి. ఒకప్పుడు తను శ్రద్ధగా, ఆనందంగా చేసిన యీ పనులలో—యిప్పుడు ఒక రకమైన అసంతృప్తి, నేరం చేశానన్న భావం కనిపిస్తూ వుంది.

ఆ సాయంత్రం సుగంధి బొన్సాయ్ మొక్కల దగ్గర నిలబడి—వాటివంక పరిశీలనగా చూస్తూ నుల్చుంది. ఆ ఆకులు-పచ్చగా మిలమిల మెరిసిపోవటం లేదు. డల్‌గా గిడసబారిపోయి, సరి అయిన ఆహారం లేక వయసుకు తగ్గట్లు ఎదగని పిల్లవాడిలా అనిపించింది. పూర్వం గోలికాయలంత వున్న నిమ్మకాయలని చూస్తే గర్వంగా వుండేది. కాని ఆ సాయంత్రం బొన్సాయ్ నిమ్మ బోనులోని మృగం లాగా నిస్సహాయంగా తనవంక చూస్తున్నట్లనిపించింది.

అప్పుడే ఆఫీసు నుంచి వచ్చిన-నారాయణరావు—"ఏమిటోయ్-అలా 'మూడీ'గా వున్నావు. ఈసారి నీ బొన్సాయ్‌లకి ఫస్ట్ ప్రయిజ్ తప్పదా? తప్పకుండా వచ్చి తీరుతుంది." అన్నాడు భార్య భుజాలచుట్టూ చేతులు వేసి దగ్గరకు లాక్కుంటూ!

సుగంధి జవాబు చెప్పలేదు. తను చదివిన వ్యాసం గురించి భర్తకి చెప్పాలని అనుకుని, మళ్లీ పైకి చెప్పలేకపోయింది—అతను నవ్వుతాడేమోనన్న సంకోచంతో.

రోజులు గడుస్తున్నాయి. సుగంధికి అయిదో నెల. పైకి అంతా మామూలుగా వున్నా ఒంటరిగా కూర్చున్నప్పుడు, అర్ధరాత్రి వేళ—వృక్షాలవట్ల మనుషులు చూపిస్తున్న క్రూరత్వం గురించిన వ్యాసం జ్ఞాపకం వస్తూండేది.

'చెట్లని సహజంగా ఎదగనీక—వాటిని కుదించి కుదించి పెంచి, వాటి పెరుగుదలకి అడ్డుపడి తను తప్పుచేస్తోందా?' అన్న ఆలోచనలు వస్తూండేవి.

ఏపుగా స్వేచ్ఛగా ఎదిగిన—వృక్షాలవంక కొత్త దృష్టితో, ఆశ్చర్యంగా మొదటిసారి చూస్తున్నట్లు చూసేది-ఆ వృక్షాలు ఆకాశంవైపుగా, తలలెత్తి గర్వంగా చూస్తున్నట్లు అనిపించి—వెంటనే తను తొట్టెల్లో పెంచుతున్న పదిహేను, యిరవై సంవత్సరాల బొన్సాయ్ మొక్కలు—మరుగుజ్జుల్లా, గిడసబారి వున్నట్లున్నవి—జ్ఞాపకం వచ్చేవి. తను అసహజంగా ప్రవర్తించిందా? ఈ ప్రకృతిలో స్వేచ్ఛగా ఎదగగల చెట్లని—తాను... ఆలోచించటానికి భయం కూడా వేస్తుండేది. 'కాని వేళ్లూ, చేతి వేళ్లూ—గోళ్లలాగా ఎప్పటికప్పుడు కత్తిరించి...'

సుగంధికి ఒళ్లంతా జలదరించినట్లు అయింది. తన గర్భంలో ఎదుగుతున్న బిడ్డకూడా అలా మరుగుజ్జులాగా పుడితే? ఎన్నడూ 'భయం' అన్నది ఎరగని సుగంధికి—ఏదో భయం. తనకి కాలూ చెయ్యీ వంకరలేని బిడ్డ పుడుతుందా? మరుగుజ్జులాంటి బిడ్డ తనకి కలిగితే? ఆపైన ఆలోచించలేకపోయింది. ఒళ్లంతా ముచ్చెమటలు పట్టేసింది. తనకి సరి అయిన బిడ్డ పుట్టకపోతే? ఎవరి సడగాలి? ఈ అనుమానాలు భర్తకి చెబితే నవ్వుతాడు. పైకి చెప్పటానికి కూడా సిగ్గు అనిపించే శంకల్తో వుడికి పోతోంది సుగంధి.

'మంత్లీ చెకప్'కి వెళ్లినపుడు సుగంధి అడిగింది.

"డాక్టర్ నాకు హెల్తీ బేబీపుడుతుందంటారా?"

"నీకా అనుమానం ఎందుకొచ్చింది? ఇద్దరూ హెల్దీగా వున్నారు. నీకు పాతికేళ్లు దాటలేదు. అన్నీ బాగున్నాయి..."

"అది కాదండీ. స్కానింగ్ చేసి ఒక్కసారి చూడకూడదూ?"

"దేనికి?"

"బేబి సరిగా వుందో లేదోనని."

"నాన్‌సెన్స్. పిచ్చి పిచ్చి భయాలు పెట్టుకోకు. కొంపతీసి మొగపిల్లవాడే కావాలన్న పిచ్చిలో పడ్డావా?"

"ఛ... ఛ... అదేం లేదండీ. ఎవరయినా ఒకటే. కాని కాలు చెయ్యి సరిగ్గా..."

"ఎందుకుండదు? మీ ఫామిలీలో ఇటూ అటూ—అవకరాలు లేవు. అలాంటప్పుడు నీకెందుకొస్తుంది?"

"నాకెందుకో భయంగా వుంది."

"మొదటి కాన్పుకి అలాగే వుంటుంది. పిచ్చి పిచ్చి ఆలోచనలు పెట్టుకోకు. హాయిగా తిను, రోజూ వాకింగ్‌కు వెళ్లు. బి హాపీ" అంది డాక్టర్.

కాని సుగంధికి మనసులో ఏదో భయం, దిగులు. ఈ మధ్య బొన్సాయ్ మొక్కల వైపుకి వెళ్లాలన్నా—వాటిని ట్రిమ్ చెయ్యాలన్నా సంకోచంగా వుంది. ఆ పని తోటవాడికి అప్పచెప్పింది.

"అదేమిటి? నీ 'పెట్స్'ని తోటవాడికి అప్పచెప్పావుట—ట్రిమ్ చెయ్యమన్నావుట?" అడిగాడు భార్యని ఆశ్చర్యంతో.

"అసలు—వాటిని నేలమీద పాతించాలనుకుంటాను—"

"ఏం?"

"నాకేమిటో ఆ బొన్సాయ్ మీద ఇంటరెస్ట్ పోయింది."

"పోనీ, ఆ పాట్స్ అలానే ఫ్రెండ్స్‌కు యిచ్చెయ్యి. ఎగబడితీసుకుంటారు."

"వాళ్లు ట్రిమ్‌చేసి—యింకా చిన్నవి చెయ్యాలనా?"

"మరి బొన్సాయ్ అంటేనే—ఎదగనివ్వకుండా వుంచటం కదా. అది ఆర్ట్"—

"ఏమో, నాకేమిటో వాటిని నేలమీద నాటి—సహజంగా ఎధగనివ్వాలనిపిస్తోంది."

"అది సాధ్యం కాదు. గుప్పెడు మన్నులో, బుల్లి తొట్టెల్లో పెరిగిన వాటిని నేలమీద పాతేస్తే—చచ్చిపోతాయి. వాటికి డైరెక్టుగా నేలలోంచి బలాన్ని పీల్చుకునే శక్తి వుండకపోవచ్చు" అన్నాడు నారాయణరావు మామూలుగా.

సుగంధి రెండు కళ్లూ కన్నీటితో నిండినాయి. తన గర్భంలో శిశువు కూడా బ్రతకదేమోనన్న భయం వెన్నులోంచి జరజరపాకింది.

"ఏమిటీ అలా అయిపోయావ్? నేను ఏమన్నానని?" నారాయణరావు కంగారుపడిపోయాడు.

"ఏం లేదు. ఏం లేదు" అంటూ కిటికీలోంచి ఏపుగా ఎదిగిన పొగడచెట్టుని చూస్తూనిల్చుంది.

ఆ చెట్టు తనకేదో శక్తిని, శాంతిని యిస్తున్నట్లు ఫీలయింది.

ఆ తరువాత సుగంధి ఎన్ని మందులు తీసుకున్నా బరువు పెరగలేదు. బలమైన ఆహారం, పళ్లూ, పాలు యివన్నీ ఎక్కడికి పోయేవో గాని, మనిషి మటుకు బలహీనంగా కనిపిస్తూ వుండేది. బొన్సాయ్ మొక్కల్నీ—రెండిటిని తీసి నేలమీద పాతమంది తోటమాలిని. సూర్యుడు పడమట వుదయిస్తున్నాడన్నంత—ఆశ్చర్యంతో వాడు ఆ చెట్లు నేలమీద నాటాడు. అవి ఎదగలేదు—చావలేదు. గిడసబారి—ఆ నేలమీద కొత్త చోటికి వచ్చినట్లు నిస్సహాయంగా, వొదిగి పోయినట్లు వున్నాయి.

సుగంధికి నెలలు నిండిన కొద్దీ—మనసులో ఏదో భయం. తనకి మరుగుజ్జుపిల్లవాడు పుడతాడేమోనన్న విపరీతమైన శంక. నిద్రపోతే ఆ నిద్రలో కలలొస్తూండేవి. కాళ్లూ చేతులూ కురచగా, అడుగు ఎత్తున, గడ్డాలూ మీసాల్తో పిల్లవాడు పుట్టినట్లు భయపడి లేచి కూచునేది.

'భార్య దేనికి కంగారు పడుతోంది? ఆమె మనసులో ఏముంది?' అన్నది తెలుసుకోటానికి ప్రయత్నించి విఫలుడయ్యాడు నారాయణరావు. సన్నగా, పాలిపోయి నెలలు నిండిన సుగంధి, భారంగా నడుస్తుంటే—ఇంట్లో అందరికీ, ఆఖరికి డాక్టర్‌కి కూడా భయంగానే వుంది. వయసు, ఆరోగ్యం, వైద్య సహాయం ప్రేమించే భర్త అన్నీ వున్న సుగంధి ఎందుకిలా చిక్కిపోతోంది? అన్నది ఎవరికీ అంతుపట్టటం లేదు.

ఆఖరికి సుగంధిని లేడీ వెల్లింగ్టన్ నర్సింగ్ హోమ్‌లో చేర్చారు. బలహీనంగా వుండటం చేత—కాస్త ఆలశ్యం అయినా, కానుపు సహజంగానే జరిగింది. కళ్లు మూతలు పడుతున్న సుగంధి—"డాక్టర్, బేబీ ఎలా వుంది?" అడిగింది నూతిలోంచిలాగా.

"నార్మల్‌గా—హెల్తీగా వుంది." అంది డాక్టర్.

# ఇరుగు-పొరుగు

[ మీరు వుంటున్న, మీకు బాగా తెలిసిన ప్రాంతాలలో ఆంధ్రేతరుల ఆచార వ్యవహారాలు, వివాహ సంప్రదాయాలు, కట్టుబాట్లు వంటివి కొన్ని ఇతర ప్రాంతీయులకు వింతగానూ, విచిత్రంగానూ, ఆసక్తిదాయకంగా వుండవచ్చును. వాటి గురించి క్లుప్తంగా అరఠావు సైజులో ఒక పేజీకి మించకుండా రాసి, (వీలైతే ఛాయాచిత్రాలతో) 'ఇరుగు-పొరుగు' శీర్షికకు పంపించండి. ప్రచురించిన ప్రతి రచనకు పారితోషికం వుంటుంది. ]



## దూరపు సంబంధాలు

మా ప్రక్కింట్లో బెంగాలీలు వుండేవారు. వాళ్ళు చాలా స్నేహంగా వుండేవారు. ఐదారేళ్ళ నుంచీ, వైజాగ్‌లో వుండటంవలన ఆవిడ తెలుగు బాగానే మాట్లాడేవారు. ఒకసారి మాటల సందర్భంలో మావారు నాకు మేనమామ అవుతారని చెప్పాను. ఆ మాటకి ఆవిడ ఆశ్చర్యపోయి, వెంటనే 'అయ్యో' అనేశారు. వాళ్ళల్లో దగ్గర సంబంధాలు చేసుకోరట. ఎంత వయస్సు వచ్చినా దూరపు సంబంధాలు అయితేనే చేసుకుంటారట. వాళ్ళు అత్తగార్ని, అమ్మగార్ని—అమ్మా, నాన్నా అనే పిలుస్తారట. ఒకసారి ఒక ఇంటితో సంబంధం కుదిరిన తరువాత, మళ్ళీ ఆ ఇంటివాళ్ళతో సంబంధం కుదుర్చుకోరట. అంటే భార్య చెల్లెల్ని, భర్త తమ్ముడికివ్వడం వంటివి జరగవన్న మాట. ఆవిడ మాటల్ని బట్టి, వాళ్ళలో అపరిచితులతోనే సంబంధాలు కుదుర్చుకోవడానికి ఇష్టపడతారని తెలిసింది।

— సుంకరి రమణి, విశాఖపట్నం

## మలయాళీల ఉగాది

చైత్రమాసం ఆరంభమయ్యే మొదటి రోజును కేరళ ప్రజలు "విషు" అంటారు.

"విషు" ముందు రోజు రాత్రి ఇంటిని శుభ్రపరచి, అలంకరించి, ముగ్గులు పెడతారు. ప్రత్యేకంగా పూజగదిలో ధాన్యం, బియ్యం, కుంకుమ, విభూతి, చందనం, పళ్ళు, పనస, అరటి పూలతో, గుమ్మడి, నక్కదోస, కంద, మామిడి మొదలైన వాటితో అందంగా అలంకరిస్తారు. ఇవన్నీ ఒక పెద్ద అద్దం ముందు పెడతారు. ఆ అద్దాన్ని పూల దండలు, బంగారు గొలుసులతో అలంకరిస్తారు. కొబ్బరికాయను పగులగొట్టి, రెండు చెక్కలలో బంగారు, వెండి నాణాలు లేక వాటితో చెయ్యబడ్డ వస్తువులూ పెడతారు. అద్దానికి రెండు పక్కలా దీప స్తంభాలను పెట్టి, వెలిగించి, వాటిని పువ్వులతో అలంకరిస్తారు. ఆ రోజు ఇంట్లో ఉన్న పెద్దవారు వేకువనే లేచి దీపాలు వెలిగించి తమ ముఖాలను అద్దంలో చూసుకొంటారు. పూజ గదిలో అమర్చబడిన వస్తువులను అద్దంలోంచి చూస్తారు. బంగారు, వెండి నాణాలను కళ్ళకు అద్దుకుని నమస్కారం చేస్తారు. ఆ తర్వాత పిల్లను కూడా అలా చేయమంటారు. దీనిని కేరళలో "విషుకణికానల్" (విషు ఫలాలను దర్శించడం) అంటారు. ప్రకృతి సంపదను పూజిస్తేనే పుణ్యం లభిస్తుందని వారి నమ్మకం.

— రాజం, మద్రాసు

"నేను ఒక్కసారి చూడాలి" అంది కంగారుగా.

"చూడు" అంటూ తల్లకిందుగా పట్టుకున్న బేబిని చూపించింది డాక్టర్ నవ్వుతూ.

"అదేమిటి తలకిందకి..." వణుకుతూ అడుగుతున్న సుగంధిని చూసి నవ్వింది.

"సిల్లీ గాళ్. ఇదిగో ఆడపిల్ల. స్నానం చేయించి పక్కన పడుకోపెడతారు—చూసుకో—" అంటూ పసిగుడ్డును పొత్తిళ్లలో వుంచి పక్కన పడుకోబెట్టింది డాక్టరు.

పసిగుడ్డు ఒళ్లంతా ఒక్కసారి తడిమి చూసింది. కాలి వేళ్లూ చేతి వేళ్లూ లెక్కపెట్టుకుంది. రెండు చెవులూ తడిమింది. అప్పుడే కొత్త ప్రపంచంలోకి ప్రవేశించిన యీ ప్రాణికి మాతృ స్పర్శ తెలిసినట్లు, ఒళ్లు విరుచుకు కేర్ మంది.

"డాక్టర్, థాంక్యూ వెరీమచ్" అంది సుగంధి గొప్ప రిలీఫ్‌తో.

"దేనికి? నీ బేబీ ఏడు పొన్లుంది. అప్పుడే నోరు పెట్టుకు అరుస్తోంది. సో...నువ్వింక హాయిగా నిద్రపోవచ్చు—" అంటూ బయటకెళ్లి పోయింది లేడీ డాక్టర్.

"సహజంగా పెరగాల్సిన చెట్లని..." మూతలు పడి పోతున్న కళ్ల వెనకనుంచి, జ్ఞాపకాల పొరల వెనకనుంచి ఆ వ్యాసంలోని వాక్యాలు జ్ఞాపకం వచ్చాయి. 'తానెంత భయపడింది? తనకి మరుగుజ్జా పుడుతుందేమోనని హడలిపోయింది... ఒక వేళ అలా జరిగివుంటే' ఆలోచించటానికి శక్తిలేనట్లు కళ్లు మూతలు పడ్డాయి.

అయిదో రోజున సుగంధి పాపనెత్తుకుని యింటికొచ్చింది. ఆమె కళ్లలో భయాలు, అనుమానాలులేవు కానీ ఆ తరువాత సుగంధి బోన్సాయ్ మొక్కలని పెంచడం పూర్తిగా మానుకుంది.

ఆమె ఫ్లవర్ షోస్‌లో పాల్గొనేది. అయితే పూలమొక్కల సెక్షన్‌లో తప్ప—బోన్సాయ్ సెక్షన్ వైపు వెళ్లేది కాదు. అటువంటి మొక్కల గురించిన పుస్తకాలు కూడా చదివేది కాదు.

తను పడిన మానసిక వేదన, భయం యివి అనవసరమైనవి, సిల్లీవి అని ఒక్క క్షణంలో అనిపించినా. ఆరునెలల మానసిక క్షోభ కలిగించిన ఈ బోన్సాయ్ హాబీ తనకి అక్కర్లేదు అనుకుంది. పచ్చగా ఎదుగుతున్న ప్రతి చెట్టులో—గుబురుగా ఎదిగిన ప్రతి వృక్షంలో చైతన్యం, సజీవమైన కాంతి సుగంధికి కనిపిస్తూ వుండేది. దానిని నిరోధించే హక్కు మనిషికి లేదు. ముఖ్యంగా తనకు లేదు అన్న నిర్ణయానికి వచ్చింది. సుగంధి బోన్సాయ్ ప్రదర్శన నుంచి ఎందుకు విరమించుకుందో, వాటిపై ఆమెకి విరక్తి ఎందుకు కలిగిందో ఎవరికీ బోధపడలేదు. ఆఖరికి భర్త కూడా, 'క్షణ క్షణముల్.... జవరాంధ్ర చిత్తముల్' అని బూజుపట్టిన భావంతో సరిపెట్టుకున్నాడు. సుగంధిలోని సౌగంధికం ఆమె అంతరంగానికి మాత్రమే తెలుసు. □